ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.11.2024 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నైజేరియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈరోజు నైజీరియా అధ్యక్షుడు బోలా అహమ్మద్ తినుబోతో ప్రధానమంత్రి ద్వైపాక్షిక చర్చలు జరిపారు.
2. ఢిల్లీ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత కైలాష్ గహ్లోత్ మంత్రి పదవికి, పార్టీకి రాజీనామా చేశారు.
3. ఉక్రెయిన్ లో విద్యుత్ ఉత్పత్తి మౌలిక సదుపాయలపై ఈ రోజు రష్యా జరిపిన భీకర దాడిలో ఐదుగురు మరణించారు.
4. ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. మరో రెండు రోజుల పాటు ఇదే పరిస్థితి నెలకొంటుందని వాతావరణ అధికారులు హెచ్చరించారు.

------------------------------

## DAY PM NIGERIA VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు నైజీరియా అధ్యక్షుడు బోలా అహమ్మద్ తినుబోతో నైజీరియా రాజధాని అభుజాలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించి ద్వైపాక్షిక సంబంధాలను

మరింత పెంపొందించేందుకు మార్గాల చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి భారత్ నైజేరియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనీ, రక్షణ, ఇంధన, సాంకేతిక పరిజ్ఞాన, ఆరోగ్య, విద్యా సాంస్కృతిక రంగాల్లో సహకారం కలిగి ఉందనీ చెప్పారు. ఉగ్రవాదం, సముద్ర చౌర్యం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయని కూడా ఆయన చెప్పారు. నైజీరియాలో ప్రతిష్టాత్మకమైన Grand Commander of the Order of the Niger, GCON పురస్కారాన్ని తనకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ మోది. ఇది కేవలం తనకే కాదనీ, భారతీయులందరికీ గౌరవమనీ చెప్పారు.  నైజీరియాలో వరద సహాయం కోసం భారత్ 20 టన్నుల సహాయ సామాగ్రి అందిస్తోందని ఆయన చెప్పారు. నైజీరియా బ్రిక్స్ కూటమిలో సభ్య దేశంగా చేరినందుకు శుభాకాంక్షలు తెలియచేస్తూ రెండు దేశాలు కలిసి అభివృద్ధి చెందుతున్న దేశాల గళాన్ని ప్రపంచానికి వినిపించగలుగుతాయని చెప్పారు.  ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా అనేక ఒప్పందాలపై సంతకాలు కూడా జరిగాయి. నైజీరియాలో భారతీయ సంతతికి చెందిన వారిని ఉద్దేశించి ప్రధానమంత్రి మోడీ ప్రసంగిస్తారు. గత 17 ఏళ్లలో భారత ప్రధానమంత్రి నైజీరియా సందర్శించడం ఇదే మొదటిసారి. తన పర్యటనలో రెండో దశలో ప్రధానమంత్రి జి20 సదస్సులో పాల్గొనేందుకు రేపు బ్రెజిల్‌లోని రియో డి జెనీరో నగరానికి వెళ్తారు. అనంతరం ప్రధానమంత్రి ఈ నెల 19 నుంచి 21 వరకు గయానాలో పర్యటిస్తారు.

**NSD**

-------------------

## NEW KAILASH GAHLOT RESIGNATION

ఢిల్లీ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత కైలాష్ గహ్లోత్ మంత్రి పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం పార్టీ పెను సవాళ్ళను ఎదుర్కొంటోందని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కి రాసిన రాజీనామా లేఖలో ఆయన పేర్కొన్నారు. ప్రజలకు పార్టీ ఇచ్చిన హామీల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమై పోయాయని కైలాష్ ఆరోపించారు. దీని వల్ల హామీలు నెరవేర్చడం కష్టసాధ్యమైపోయిందన్నారు. మరోవైపు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ కైలాష్ గహ్లోత్ రాజీనామాను సాహసోపేత చర్యగా అభివర్ణించారు. అటు కైలాష్ రాజీనామా బీజేపీ కుట్రలో భాగమేమని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు.

**NSD**

------------------------

## Girirai

దేశవ్యాప్తంగా జౌళి ఉత్పత్తి పరిశ్రమలకు చేయూతను అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం విజన్ నెక్స్ట ప్రణాళికను ప్రవేశపెట్టిందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. చెన్నైలోని నిఫ్ట్ లో ఈరోజు జరిగిన సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్ లో జౌళి పరిశ్రమ విలువ 176 బిలియన్ డాలర్లకు చేరిందని గిరిరాజ్ తెలిపారు. 2030 నాటికి ఈ విలువ 350 బిలియన్ డాలర్లకు చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------

## CHENNAI- PARL. COMMITTEE

భారత తీర ప్రాంతపు సరిహద్దుల్లో మోహరించిన భారత కోస్ట్ గార్డు పని తీరును సమీక్షించేందుకు రక్షణ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చెన్నైలో ఆదివారం సమావేశమైంది. రాధామోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రక్షణ శాఖ, భారత కోస్టు గార్డు విభాగానికి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. తీర ప్రాంతంలో ఎదురవుతున్న భద్రతా సవాళ్ళను ఎదుర్కొనే దిశగా తమ శాఖ సామర్థ్యాలు, వ్యూహాత్మక చర్యలు, సంసిద్ధతకు సంబంధించి సమగ్ర నివేదికను భారత కోస్ట్ గార్డు డైరెక్టర్ జనరల్ ఎస్. పరమేశ్ సమర్పించారు. అక్రమంగా చేపల వేట, స్మగ్లింగ్, మానవ రవాణా వంటి వ్యవహారాలను నిరోధించడంలో కోస్ట్ గార్డు తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.

**NSD**

----------------------------------

**EV Policy:**

ఎలక్ట్రిక్ వెహికల్- EV విధానాన్ని రేపటి నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తీసుకురానున్నట్లు ఆ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. జీవో 41 ద్వారా ప్రవేశపెడుతున్న ఈ విధానం, 2026 వరకు అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ తరహా పరిస్థితులు హైదరాబాదులో రాకుండా ఈ విధానాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఎలక్ట్రిక్ టూవీలర్లు, ఆటోలు, బస్సులు, ఇతర వాహనాలకు 100% పన్ను మినహాయింపు ఉంటుందని మంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీ కూడా ఉండబోదని తెలిపారు.

**DESK**

-------------------------------

**DELHI-POLLUTION**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. ఢిల్లీ-NCRలో గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది. ఈ సాయంత్రం ఐదు గంటలకు ఈ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ AQI 447గా రికార్డయింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి CPCB ప్రకారం Delhi షాదీపూర్ స్టేషన్ లో 468 AQI నమోదు కాగా, వజీర్ పూర్ లో 468, ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో 467, పంజాబీ బాగ్ లో 457గా ఉంది. మరోవైపు ఢిల్లీ, NCR ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు ఈ రాత్రి, రేపు తెల్లవారు జామున దట్టమైన పొగ మంచు అలుముకుంటుందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది.

**NSD**

-----------------------------

**TOMATO PRICES:** టొమాటో ధరలు గత నెలరోజుల్లో 22 శాతం మేరకు తగ్గాయి. మార్కెట్ లో సరఫరా పెరగడంతో ఈ ధరలు తగ్గినట్లు తెలుస్తోంది. నవంబర్ 14 నాటికి అఖిల భారత సగటు ధర కిలోకి 52 రూపాయల 35 పైసలు ఉంది. అంతకు ముందు నెలతో పోలిస్తే ఇది 22 శాతం తక్కువ. ఢిల్లీ లోని ఆజాద్ పూర్ మండిలో క్వింటాల్ ధర 5,883 రూపాయల నుంచి 2,969 రూపాయలకు తగ్గింది. Pimpalgaon, Madanapalle Kolar వంటి ఇతర కీలక టోకు మార్కెట్లలో కూడా ధరలు తగ్గాయి.

**NSD**

---------------------------------

**PM - BALASAHEB THACKERAY:** శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆయనకు ఈరోజు నివాళి అర్పించారు. బాలాసాహెబ్ దార్శనికుడనీ, మహారాష్ట్ర అభివృద్ధికి, మరాఠా ప్రజల సాధికారతకు ఆయన చేసిన కృషి ఎనలేదనీ మోది అన్నారు. బాలాసాహెబ్ స్వరం, ఆచంచలమైన నిశ్చయం అనేక తరాలవారికి స్ఫూర్తినిస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

--------------------------------

**DELEGATION**

మాల్దీవులకు చెందిన జర్నలిస్టులు, కంటెంట్ క్రియేటర్ల బృందం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం హైదరాబాదులో పర్యటిస్తోంది 15 మంది సభ్యుల ఈ బృందం ఈనెల 20వ తేదీ వరకు హైదరాబాదులోనే ఉంటుంది. భారత సంస్కృతి సృజనత్మకత వారసత్వంలో వివిధ పార్శ్వాల గురించి అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**DESK**

-------------------------

**RUSSIAN ATTACK**

ఉక్రెయన్ వ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాల వ్యవస్థను లక్ష్యంగా చేస్తూ రష్యా మిస్సైల్, డ్రోన్ దాడులు జరిపిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ తెలిపారు. ఈ దాడుల్లో ఐదుగురు మరణించారని, ఇంధన మౌలిక వనరులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. దక్షిణ ఉక్రెయిన్ లోని మైకోలైవ్ నగరంలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఇక్కడ ఇద్దరు చనిపోగా, చాలా మంది గాయపడ్డారు. నల్ల సముద్రం తీరంలో ఉన్న ఒడిసా ఓడరేవులో విద్యుత్ సరఫరా నిలిచిపో ంది. గత మూడు నెల్లలో ఇదే అతి పెద్ద దాడి అని ఉక్రెయిన్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**NSD**

-----------------------------------

## INDIA COP29:

వాతావరణంలో మార్పులను ఎదుర్కొనేందుకు ఆర్థిక వనరుల సమీకరణ, దుష్ప్రభావాలు తగ్గించేందుకు చేపట్టే కార్యక్రమాల గురించి చర్చల్లో పాల్గొనేందుకు అభివృద్ధి చెందిన దేశాలు సుముఖత చూపకపోవడం పట్ల మన దేశం అసంతృప్తి వ్యక్తం చేసింది..అజర్ బైజాన్ లోని బాకు లో జరుగుతున్న కాప్ 29 సదస్సులో మన దేశం ముగింపు ప్లీనరీ సమావేశంలో ఒక ప్రకటన చేసింది.

**NSD**

--------------------------------